విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 14 ఫిబ్రవరి, 2024

జీవోను అమలు చేయాల్సిందే..!

విశాలాంధ్ర - నంద్యాల: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమ్మెకాలంలో న్యాయమైన కోరికలను తీరుస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, తమన్యాయమైన కోరికలు వెంటనే పరిష్కరించాలని పారిశుద్ధ్య కార్మికులు డిమాండ్ చేశారు. సమ్మె కాలంలో వేతనాన్ని చెల్లిస్తామని ఇప్పటివరకు అతిగతి లేదన్నారు.ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం తమ న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలన్నారు.అనంతరం చైర్ పర్సన్ మాబున్నీసాకు ఏఐటీయుసి పారిశుద్ధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ప్రసాద్, అధ్యక్షుడు రంజిత్ కుమార్,కార్యదర్శి ప్రతాప్,ఉప కార్యదర్శి జే చిన్నమ్మ, సలహాదారుడు మస్తానయ్య, ట్రెజరీ మంగమ్మ, మద్దయ్య, జయమ్మ, ఓబులేసు, కమలాకర్, శివరాముడు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం -వడిత్యా శంకర్ నాయక్ వెల్లడి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ పెట్టలని జిల్లా అధికారులను ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యశంకర్ నాయక్ కోరారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల చైతన్యమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా ఎస్టీ కమిషన్ను ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుందన్నారు. ప్రధానంగా విద్య వైద్య రంగాలలో అనేక సంస్కరణలు చేసిన ప్రభుత్వం గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పనలో పెద్దపీట వేసిందనీ పేర్కొన్నారు. అలాగే గిరిజనుల భూ యజమానుల హక్కుల కోసం ఆర్ ఓ ఎఫ్ ఆర్ ను ప్రవేశపెట్టి గిరిజనులను యజమానులుగా తయారు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అంతేకాకుండా పదవుల్లో, పనుల్లో 50% పైగా రిజర్వేషన్లను కల్పించి నాయకులుగా తీర్చిదిద్ది సామాజిక న్యాయం చేశారన్నారు. గత ప్రభుత్వంలో గిరిజనాభివృద్ధికి ఐదేళ్ల కాలంలో రూ 5 వేల కోట్లు వెచిస్తే నేడు రూ 20 వేల కోట్ల పైగా నిధులను వెచ్చించిందన్నారు. మీడియా సమావేశంలో జీపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, విద్యార్థి విభాగం రాయలసీమ ఇన్చార్జి రవీంద్ర నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉషనయ్య సోషల్ మీడియా ఇన్చార్జ్ హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి-ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రసాదరావుకు ఏఐవైఎఫ్ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా వ్యాప్తంగా ఆరు నియోజక వర్గాల ప్రజలు నిత్యం వైద్య సేవల కోసం వస్తూ ఉంటారని, అయితే ప్రభుత్వ వైద్యశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో హాస్పటల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని టాయిలెట్స్ చాలా అపరిశుభ్రంగా ఉన్నాయని, అంతేకాక వైద్యం కోసం వచ్చే పేద ప్రజలు ఆ టాయిలెట్స్ లోకి వెళ్లడానికి కూడా చాలా ఇబ్బందికర పరిస్తితులున్నాయని, దుర్వాసనలు వెదజల్లుతున్నాయన్నారు. ఇందుకు ప్రధానకారణం హాస్పిటల్లోని టాయిలెట్స్‌లో నీటివసతి సక్రమంగా లేకపోవడమేనని వారన్నారు. తక్షణమే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో టాయిలెట్స్ తక్షణమే శుభ్రం చేయించి, వాటర్ సప్లై సక్రమంగా అందుబాటులోకి తెప్పించి, పేద రోగులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మధు, పెద్దారెడ్డి పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-నంద్యాల: రైతుల పంటలకు గిట్టుబాటుధర చట్టాన్ని అమలు చేయాలని, ఏ రంగంలో పని చేసే కార్మికులకైనా కనీస వేతనం 26వేలు చెల్లింపు,కౌలురైతులకు పంట రుణాలు, పంటనష్టం, ఇన్సూరెన్స్ సౌకర్యం భూ యజమానితో సంబంధం లేకుండా కల్పించాలని, ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు వేతనం 600 చెల్లించాలని, ట్రాన్స్ పోర్ట్ కార్మికుల మెడపై పెట్టిన కత్తి హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను కొనసాగించాలని కోరుతూ ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్, ట్రాన్స్ పోర్ట్ సమ్మె, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, టిఎన్టియుసి ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, రైతుసంఘ జిల్లా కార్యదర్శి సోమన్న, వ్య.కా.స. జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు ,టిఎన్టియుసి కార్యదర్శి శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు,సుబ్బమ్మ,వరలక్ష్మి, సుశీలమ్మ, రమేష్ ,ఆనంద్, బాలవర్ధి తదితరులు పాల్గొన్నారు

డా.సుధీర్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం..!

విశాలాంధ్ర - పాములపాడు : వైసీపీ నందికొట్కూరు నియోజకవర్గం అభ్యర్థి డా.ధార సుధీర్ గెలుపు కోసం మన మందరం కలిసికట్టుగా పనిచేయాలని మండల వైసీపీ అధ్యక్షులు రామలింగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం రామ లింగేశ్వరరెడ్డి స్వగృహమైన తుమ్మలూరులో అభ్యర్థికి మండల వైసీపీనాయకులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి సైనికుల పనిచేసే డా. ధార సుధీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలుపొందించి మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ జబ్బర్, సర్పంచ్ వరప్రసాద్, మండల వైసీపీ నాయకులు చౌదయ్య, విజయసింహ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,బాలీశ్వర్ రెడ్డి, బంగారు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

విశాలాంధ్ర -బనగానపల్లె : వాహనదారులు రోడ్డుభద్రతా నియమాలు పాటించాలని.. జాతీయరహదారిపై రవాణా శాఖ నియమ నిబంధనలు డ్రైవర్లు తప్పక పాటించాలని జిల్లా రవాణా అధికారిశివారెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తిమ్మరసు నాయుడు పేర్కొన్నారు. ఎనకండ్ల గ్రామంలో గల మై హెూమ్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు జిల్లా రవాణా అధికారి శివారెడ్డి , మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ తిమ్మరుసు నాయుడు ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో ఎస్సై రామిరెడ్డి, అసిస్టెంట్ ఎం వి వై సుబ్బయ్య, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనాన్ని ఆపలేరు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. మండల పరిధిలోని కోటకందు కూరులో తాలూకా నాయకులు నాగ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. గ్రామానికి చెందిన ఆదినారాయణ, బాల దాసరి, జ్వాలా వారి అనుచర వర్గం సుమారు 30 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి భూమా అఖిలప్రియ, తాలూకా యువ నాయకులు భార్గవ్‌రామ్‌లు ఆహ్వానిం చారు.రోజురోజుకు టీడీపీకి ఆదరణ పెరుగుతుందన్నారు. నమ్మి పార్టీలో చేరిన వారికి భూమా కుటుంబం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చాంద్ భాష, కాంట్రాక్టర్ నన్నేభై గారి జిలాని తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మాంక్ ప్రదర్శనకు
వేంపెంట విద్యార్థి సంతోష్ రాజు ఎంపిక

విశాలాంధ్ర - పాములపాడు : వేంపెంట జడ్పీహెచ్ హైస్కూల్ విద్యార్థి సంతోష్ రాజ్ రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మాంక్ ప్రదర్శనకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి తెలియజేశారు. ఆయన ఇటీవలే నంద్యాలలో సెయింట్ జోసఫ్ హైస్కూల్లో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పదో తరగతి చదువుతున్న సంతోష్ రాజు అనే విద్యార్థి తక్కువ ఖర్చుతో సోలార్ అగ్రికల్చర్ పెస్టిసైడ్స్ విత్ స్ప్రేయర్ విత్‌లో కాస్ట్ చేసే విధానం కనుగొని జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపాదించి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్టు తెలిపారు, ఈనెల 18,19 తేదీల్లో చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయునిలు విద్యా ర్థులు విద్యార్థునిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు నాగ శేషులు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు షరీఫ్ కోటయ్య పాల్గొన్నారు.

రైతు భరోసా ద్వారా మెరుగైన సేవలు

విశాలాంధ్ర - వెలుగోడు : రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆత్మకూరు డివిజన్ వ్యవసాయ అధికారి ఆంజనేయులు సూచించారు.మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు భరోసా కేంద్ర సిబ్బందితో ఏడి ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రబీలో సాగుచేసిన పంటలు 100 శాతం పూర్తి చేసినందుకు వారిని అభినందిస్తూ , ఈకేవైసి వెంటనే పూర్తి చేయాలని సిబ్బందికి ఏడి సూచించారు. పిఎం కిసాన్ లబ్ధి కొరకు ప్రతి రైతు ఈ-కేవేసి చేసుకోవాలని చెప్పారు.ఆర్బికేల ద్వారా విత్తనాలు, ఎరువులతోపాటు పురుగుల మందులు కూడా రైతులకు అందజేస్తామని తెలిపారు.ఆర్బీకే సిబ్బంది అన్నివేళలా రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.

పదిలో ఉత్తీర్ణత సాధించేందుకు కృషి

విశాలాంధ్ర -రుద్రవరం : పదవ తరగతి విద్యనభ్యసించే ప్రతి విద్యార్థి పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతను సాధించేలాగా కృషి చేయాలని జిల్లా బాలికల అభివృద్ధి అధికారిణి నాగ సువచ్చల ఉపాధ్యాయ సిబ్బందితో అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల పరిసరాలు, గదులు, విద్యార్థులకు ఏర్పాటు చేసే భోజనాన్ని, పాఠశాలకు చెందిన పలురికార్డులు ఆమె పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందితో ఆమె మాట్లాడుతూ పది తరగతిలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధించేందుకు కృషి చేయాలని సిబ్బందికి ఆమె సూచించారు. ఈమె వెంట పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి , సిబ్బంది ఉన్నారు.

నూతన విద్యా విధానం తక్షణమే రద్దు చేయాలి-ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర -బేతంచెర్ల: నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, మండల నాయకులు ప్రదీప్,నందవిశ్వనాథ్, విజయ్‌ల ఆధ్వర్యంలో బేతంచర్లలోని పాఠశాల, కళాశాలల విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు .అనంతరం వారు మాట్లాడుతూ విద్యారంగంలో చోటు చేసుకుంటున్న సమూల మార్పులపై పోరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాలక ప్రభుత్వాలు నూతన విద్యావిధానం తీసుకొచ్చి విద్యా వ్యవస్థను నాశనం చేసి పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ఉందన్నారు. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తూ కార్పొరేటు శక్తులకు ఊడిగం చేస్తున్నారని మోడీ హయాంలో రాజ్యాంగాన్ని అపహస్యం చేసే విధానాలు, మతోన్మాదాన్ని బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు. తక్షణమే మెగాడీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని యడల రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.సమావేశంలో భాను, ప్రకాష్, రమేష్, సిద్దు, జగదీష్ ,రియాజ్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర -పాణ్యం: మండల పరిధిలోని ఎస్.కొత్తూరులో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.50,116లు విరాళం ఇచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి సురేష్ స్వామి తెలిపారు. దాతలు పాలూరు వెంకట ధీరజ్,పాలూరు సాయి శ్రీనీరజ, నాగరాజారావు,పద్మ ఆలయంలో జరుగుతున్న మహా ప్రాకార నిర్మాణానికి తమవంతుగా ఈవిరాళం ఇవ్వడం జరిగిందన్నారు వీరికి ఆలయం మర్యాదలతో పూజలు నిర్వహించి సత్కరించడం జరిగింది.

అభివృద్ధి చేస్తే జైలుకు పంపిస్తారా..!

విశాలాంధ్ర-చాగలమర్రి : ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినందుకా నన్ను, మా తండ్రి గంగుల ప్రభాకర్ రెడ్డిని అరెస్టు చేస్తారా అని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి టీడీపీ నాయకులను సూటిగా ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న నాలుగో విడత ఆసరా కార్యక్రమంలో రాష్ట్ర జలవనురుల సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగామండలంలోని 318 గ్రామ ఐక్య సంఘాలకు రూ. 1.64కోట్ల ఆసరా చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయం కోసం వచ్చిన వ్యక్తి నుంచి డబ్బులు లాక్కునే నీచ సంస్కృతి గంగుల కుటుంబానికి లేదన్నారు. మహిళలకు అన్ని విధాల చేదోడువాదోడుగా ఉండి ఆర్థికం గా నిలబడే విధంగా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగనన్నదే

రుద్రవరం : ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంక్షేమ కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన ప్రతి హామీని నేడు నెరవేర్చడం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే గంగుల బిజెంద్రా రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో వైఎస్ఆర్ ఆసరా నాలుగవ విడత సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని 662 గ్రూపులకు రూ.4.60 కోట్ల చెక్కును ఆయన అందజేశారు.

మహిళలకై ప్రత్యేక బ్యాంక్ ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల పట్టణంలో మహిళలకై నూతనంగా జనని మాక్స్ లిమిటెడ్ నూతన బ్రాంచి ప్రారంభించినట్లు బ్యాంక్ సీఈవో రమణ తెలిపారు. పట్టణంలోని సాయిబాబానగర్ కేబిఎస్ కాలనీలో డాక్టర్ ఇంటి ఆదినారాయణతో పాటు పుర ప్రము ఖులతో బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సీఈవో రమణ మాట్లాడుతూ జనని మాక్స్‌లో రోజు వారి పొదుపులు, నెలవారి పొదుపులు చేసుకున్నవారికి 12 శాతం అనగా రూపాయి పొదుపుపై వడ్డీ ఇవ్వడం జరుగుతుందని అలాగే పొదుపులపై మూడు రెట్లుఅప్పు సౌకర్యం దొరుకుతుందని, ఎఫ్డిలు, ఆర్డిలకు 9 నుండి 12 శాతం వడ్డీ లభిస్తుందని ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా కోవెలకుంట్ల, ఆళ్ళగడ్డ, చాగలమర్రి పట్టణాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న "జననీ కోఆపరేటివ్ బ్యాంకు ఇప్పుడు మన నంద్యాల పట్టణంలో ప్రారంభించామన్నారు. అవకాశాన్ని పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మధు, కశెట్టి కృష్ణమూర్తి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహా గౌడు, మహిళా నాయకురాలు పూజారి చెన్నమ్మ, బాలమురళి తదితరులు పాల్గొన్నారు.

తన మద్దతు భూమా కిషోర్‌రెడ్డికే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, టిడిపి నాయకులు ఏవి సుబ్బారెడ్డిని ఆళ్లగడ్డలో తాలూకా బీజేపీ ఇంచార్జ్ భూమా కిషోర్ రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే ఎన్నికల్లోతాను ఆళ్లగడ్డ అసెంబ్లీ నుండి పోటీకి సిద్ధంగా ఉన్నానని మీ మద్దతు.. సహకారం కావాలని భూమా కిషోర్ రెడ్డి ఏవి సుబ్బారెడ్డిని కోరడం జరిగింది. స్పందించిన ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ బిజెపితో పొత్తుపై చర్చలు జరుగుతున్నాయని టీడీపీ, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా బిజెపికి ఆళ్లగడ్డ సీటు కేటాయిస్తే కచ్చితంగా నా మద్దతు భూమా కిషోర్ రెడ్డికి ఉంటుందని ఏవి సుబ్బారెడ్డి తెలిపారు. భూమా కుటుంబం తరపున కిషోర్‌రెడ్డికి ఇస్తే బాగుంటుందని నేను కూడా అభిప్రాయపడ్డానన్నారు. వ్యక్తిగతంగా నా అభిప్రాయం చెప్పేది కాదని అధిష్టానంపై ఆధారపడి ఉంటుందని పొత్తులు ఉండి బిజెపికి కేటాయిస్తే తన మద్దతు భూమ కిషోర్ రెడ్డికి ఉంటుందని ఏవి సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.

వంట పాత్రలో పడి చిన్నారికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలోని కోటగడ్డ వీధిలో మంగళవారం ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు నాలుగేళ్ల చిన్నారి జయసింహ వంటపాత్రలో పడి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబీకులు చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానిక కేరళ వైద్యాశాలకు తరలించారు. చిన్నారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నంద్యాలకు తరలించినట్లు కుటుంబీకులు తెలిపారు.

19న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఈనెల 19న మండల సర్వసభ్య సమావేశంలో నిర్వహిస్తున్నట్లు ఎంఎడీవో సాయికృష్ణ మంగళవారం తెలిపారు. ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి అధికారులు వారి శాఖలకు సంబంధించిన తాజా ప్రగతి నివేదికలను సమావేశానికి మూడు రోజులు ముందుగా కార్యాలయంలో అందజేయాలని కోరారు. సమావేశానికి ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అందరూ హాజరుకావాలని తెలిపారు.

ఆర్థికంగా మహిళలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పాములపాడు : ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందినప్పుడు తన కుటుంబం గ్రామం రాష్ట్రాభివృద్ధి చెందుతుందని నందికొట్కూరు వైసీపీ ఇన్చార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుదీర్ అన్నారు. మంగళవారం పాములపాడు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో నాలుగో విడత ఆసర పథకం చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని ఐకెపి వెలుగు ఏపిఎం అనురాధ ఆధ్వరంలో పొదుపు మహిళలకు చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డాక్టర్ దారా సుధీర్ హాజరయ్యారు. ఈ ఆసరా పథకం కింద మంజూరైన రూ.4.93 లక్షల చెక్కును పంపిణీ చేశారు.

జెఇఇ మెయిన్స్ ఫలితాలలో రావుస్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

విశాలాంధ్ర - నంద్యాల: నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ వారు ప్రకటించిన జెఇఇ మెయిన్స్ ఫేస్ -1 ఫలితాలలో రావుస్ విద్యార్థులు అద్భుతమైన పర్సంటైల్ సాధించి ప్రతిభ కనబరిచినట్లు కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు, డైరెక్టర్ మోని చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెఇఇ మెయిన్స్ లో బీవీ కార్తికేయ శర్మ (జనరల్) 97.938, ఆర్. విష్ణు ప్రియ 90.336, సౌజన్య 89.129, ఎంవి పద్మావతి 88.498 , శ్రీరంగభరత్ 83.972, జి శ్రావ్య 83.696, ఆర్ సమీర 83.647, చిన్న మౌలాలి 83.355, సత్య మహేశ్వరి 81.957, నంద కిషోర్ 81.039 పర్సంటేజిలతో రావుస్ విజయ పరంపర కొనసాగించారని అప్పారావు తెలిపారు. 32 సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా రావుస్ కళాశాల విజయాలు సాధిస్తుందన్నారు. కళాశాల డైరెక్టర్ మోనిచంద్ర మాట్లాడుతూ ఫేస్ 2 ఫలితాలలో ఇంతకన్నా మెరుగైన ఫలితాలతో మీ ముందుంటామని తెలియజేశారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను, తల్లిదండ్రులను, జెఇఇ అధ్యాపక బృందాన్ని కళాశాల చైర్మన్ అప్పారావు, డైరెక్టర్ మోని చంద్రలు అభినందించారు.

వసంత పంచమికి పూర్తి అయిన ఏర్పాట్లు

విశాలాంధ్ర - కొత్తపల్లె : కొలనుభారతి దేవి అమ్మవారి పుట్టిన రోజుకు ఆలయం సర్వం సిద్ధం అయింది. ఆలయ ఈఓ మోహన్, చైర్మన్ వెంకటనాయుడుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంగళవారం కొలనుభారతి ఆలయంలో జరిగే వసంత పంచమికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. క్యూలైన్లు, భక్తులు సేదతీరేందుకు టెంట్లు, అక్షరాభ్యాసాలకు ప్రత్యేక స్థలం, మహిళలకు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదుల ఏర్పాట్లు, భక్తులకు భోజసౌకర్యం ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పీఆర్ డీఈ ధనిబాబు ఆదేశాలమేరకు భక్తులకు ఇబ్బందిలేకుండా సర్పంచు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రహదారిపై చిప్స్(చిన్న కంకర) పరచడం, దానిపై దుమ్ము దూళీ రాకుండా వాటర్ ట్యాంకర్లతో నీటిని పట్టిస్తున్నారు.అమ్మవారి ఆలయం విద్యుత్ దీపాలంకరణతో వెలిగిపోతూ వసంత పంచమికి సర్వం సిద్దంగా ఉంది. ఆలయ పరిసరాల్లోని సప్తశివాలయాలు కూడా వసంత పంచమికి సిద్ధం అయ్యాయి. వసంత పంచమి వేడుకలలో ఎక్కడా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 60 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషన్ తెలిపారు. వీరితో పాటు ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్ఐలను పర్యవేక్షణకోసం నియమిస్తున్నట్లు వెల్లడించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఎమ్మెల్యే వద్దకు చేరిన చేపల పంచాయితీ

విశాలాంధ్ర-రుద్రవరం: మండల పరిధిలోని ఆలమూరు గ్రామ సమీపంలోని శీల బోయిన చెరువులో నీరు లేకుండా చేయాలని ఉద్దేశంతో చెరువులో ఆయిల్ ఇంజన్ లను ఏర్పాటు చేసి నీరును వ్యవసాయ రైతులు, వంట పొలాలకు సాగునీరును పారించుకుంటూ తమకు నష్టం చేకూర్చేందుకు సిద్ధపడుతున్నారంటూ దీనిపై మాకు న్యాయం చేయాలని ఆలమూరు గ్రామానికి చెందిన పలువురు బెస్తలు ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కి మంగళవారం వివరించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా మీకు నష్టం కలగకుండా ఉండటానికి తగిన న్యాయం విచారించి చేస్తామని చెప్పారు. దీనిపై గ్రామానికి చెందిన బెస్త నాయకుడు పాములేటి, లింగన్న, మనోహర్, హరికృష్ణలు మాట్లాడుతూ గ్రామంలో దాదాపుగా 100 కుటుంబాలకు చెందిన బెస్తలు తమ వృత్తిగా సమీపంలోనే శీల బోయిన చెరువులో నాటినుండి నేటి వరకు లక్షలాది రూపాయలు వెచ్చించి చేప పిల్లలను కొని చెరువులో వదిలి వాటిని అమ్ముకొని జీవనం సాగిస్తున్నాము. ఇదే క్రమంలో ఈ ఏడాది మూడు నెలల క్రితం 250000 చేప పిల్లలను 10 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి చెరువులో వదలడం జరిగిందన్నారు. వర్షాలు తక్కువ కురవడంతో నీటి శాతం చెరువులో తక్కువగా ఉందన్నారు. ఇదే క్రమంలో చెరువు సమీపంలోనే వందలాది రైతులు రెండవ పంటను సాగు చేస్తున్నారు. వీరి పంటలకు సాగునీరును పారించుకునేందుకు చెరువులో ఆయిల్ ఇంజన్లను ఏర్పాటు చేసి నీటిని పారించుకుంటున్నారు. దీంతో లక్షలాది రూపాయలు వెచ్చించి మేము వదిలిన చేప పిల్లలు నీరు తక్కువగా ఉండడంతో చేపలన్ని మృతి చెందే అవకాశం ఉందన్నారు. చేపలు వృద్ధి చెందక చివరకు చనిపోతే మా కుటుంబాలన్నీ రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నాయకులు మాకు న్యాయం జరిగేలాగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా మీకు న్యాయం జరిగేలాగా చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన సీనియర్ పాత్రికేయుడు

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కే శ్రీనివాసులును సీనియర్ పాత్రికేయులు శీలంశెషు, సోషల్ వెల్ఫేర్ రిటైర్డ్ ఆఫీసర్ లింగస్వామిలు మర్యాదాపూర్వకంగా కలిశారు.ఒంగోలుజిల్లా జాయింట్ కలెక్టర్‌గా, రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పనిచేసి అక్కడి ప్రజల మన్నలు, పొంది ఉత్తమ సేవలు అందుకొని నంద్యాల జిల్లా కలెక్టర్గా రావడం ఇక్కడి ప్రజలకుశుభసూచకమని జిల్లా కలెక్టర్‌ను పూలబొకే శాలువాతో సన్మానించారు. ఆత్మకూరు పట్టణంలో పలు సమ స్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.

ఐక్యమత్యంతో ఉందాం..!

విశాలాంధ్ర-డోన్ : ఐక్య మత్యంతో అందరం కలిసి ఉందామని సమైక్య కమిటీ ప్రెసిడెంట్ బిషప్ రెవరెండ్ బందెల రాజు అన్నారు. మంగళవారం డోన్ పట్టణం లోని సమైక్య క్రైస్తవ కమ్యూనిటీ హాలులో కార్యాలయం ప్రారంభించారు. ఈర్లపాటి కుటుంబీకులు భవనాన్ని సహృదయంతో క్రైస్తవ కమ్యూనిటీ హాలు నందు కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అమృత రాజ్, జాయింట్ సెక్రెటరీ ఏ.జీవన్‌బాబు, చీఫ్ అడ్వై జర్ రాజశేఖర్, ట్రెజరర్ ఇస్సాక్, డోన్ పట్టణ దైవ సేవకులు మరియు కమిటీ సభ్యులు హాజరయ్యారు.

Change of Name
I KONDURI HARI VIJAY (old name) S/o KUNDURU VENKATA RAMI REDDY, H.No. 3-92, Bukkapuram (Village), Mahanandi (Mandal)- 518512, Nandyal Dist. A. P. hereby state that I have changed my name KONDURI HARI VIJAY (old name) TO KUNDURU HARI VIJAY (new name) and known as KUNDURU HARI VIJAY.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 14, ఫిబ్రవరి 2024

17న జరగనున్న సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : రాజ్యాంగాన్ని రక్షించుకుందాం- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అన్నదానిపై ఈనెల 17న సీ క్యాంప్‌లోని లలిత కళామందిరంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని సీపీఐజిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం ఎస్టీయూ కార్యాలయంలో సీపీఐ ,సీపీఎం, కాంగ్రెస్ సీపీఐ జిల్లా కార్యదర్శి నాయకులు బి గిడ్డయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్‌లు పాత్రికేయులతో మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో రాజ్యాంగానికి పెనుప్రమాదం సంభవించిందని, దాన్ని కాపాడుకోవలసి అవసరం ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రశ్నించిన వారిపై ప్రతి పక్షపార్టీల నేతలపై దాడులు పెరిగిపోయాయన్నారు. సీబీఐ, ఈడీల కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. దేశంలో కులాల పేరుతో మతాల పేరుతో గొడవలు పెడుతున్నారన్నారు. భాతర దేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడుపై ఉందన్నారు. బీజేపీని గద్దెదించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, ఫెడరలిజం, లౌకికతత్వం, ప్రాథమిక హక్కులను మంటకలుపుతుందన్నారు. దేశ సంపదను ఆదాని, అంబాని లాంటికి కట్టబెడుతుందని విమర్శించారు. మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే అంబేద్కర్ రాసిన ఈ రాజ్యాంగాన్ని రద్దుచేసే ప్రమాదం కూడా లేకపోలేదన్నారు. 2024 ఎన్నికలలో బీజేపీని, బీజేపీకి మద్దతు ఇచ్చే పార్టీలను ఓడించడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ నెల 17న కర్నూలు రాజ్యాంగాన్ని కాపాడుకుందాం -ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం అన్న సదస్సు జరుగుతుంద న్నారు.ఈ సదస్సుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గోపాలగౌడ, సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషన్, ప్రముఖ రాజ్యాంగ విశ్లేషకులు పైసల్‌ఖాన్, రాజ్యాంగ పరిరక్షణ వేధిక రాష్ట్ర కన్వీ నర్ వడ్డె శోభనాద్రీశ్వరరావు, కో కన్వీనర్ విజయ రావు, సీపీఐ రాష్ట్రకార్యదర్శి కె రామకృష్ణ, సీపీఎం రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసరావు, జైభారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జెడి లక్ష్మీ నారాయణ, ప్రత్యేక హెూదా సాధన సమితి నాయకులు చలసాని శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసి రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఎంఎ గఫూర్, న్యాయవాది జయరాజు తదితరులు పాలొంటా రని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్య దర్శులు ఎస్ఎన్ రసూల్, ఎస్ మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాథం, నగర కార్యదర్శి పీ రామకృష్టారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి బతుకన్న, న్యాయవాది కుమార్ తదితరులుఉన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి పిలుపు మేరకు కర్నూలు జిల్లా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, సాయి కాలేజ్, మరియు ఇతర కళాశాలల నందు నూతన జాతీయ విద్య విధానం రద్దు చేయాలని రిజెక్ట్ నెప్ సేవ్ ఎడ్యుకేషన్, రిజెక్ట్ బిజెపి సేవ్ ఇండియా అని సంతకాల సేకరణ చేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ షాబీర్ భాష తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తానని కేంద్ర ప్రభుత్వం విద్యా రంగాన్నే కాషాయకరణ చేయడానికి కుట్ర పడుతుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో పాఠ్యాంశాల్లో మత భావజాలాలను ప్రేరేపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయడం దుర్మార్గమన్నారు. విద్యారంగానికి కేంద్రం నుండి 10 శాతం రాష్ట్రం నుండి 30% నిధులు ప్రభుత్వ విద్యారంగానికి కేటాయించి, భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేసి దేశం కోసం ప్రాణాలు అర్పించినటువంటి వీరుల యొక్క జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్పించి శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేసేంతవరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు.

తక్షణమే జీవోలు విడుదల చేయాలంటూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు: మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెకాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలకు జీవోలను విడుదల చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని, తక్షణమే హామీలపై జీవోలు విడుదల చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగిందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బి.ఎల్లప్ప, ఏఐటీయూసీ తాలూకా సహాయ కార్యదర్శిలు రంగన్న విజయేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అనేక సంవత్సరాలుగా సమస్యలు పరిష్కరించకుండా పాలక ప్రభుత్వాలు మోసం చేస్తూ రావడం జరిగిందని, గత నెలలో 16 రోజుల పాటు కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని బిడ్డలకు హాజరుకాకుండా సమ్మెను చేపట్టడం జరిగిందని, ప్రభుత్వం స్పందించి సమ్మెన విరమిస్తే మీ న్యాయమైన సమస్యలను వైసీపీ ప్రభుత్వం పరిష్కరిస్తుందని మాయమాటలతో చెప్పి సమ్మెను విరమించడం జరిగిందని సమ్మె విరమించి నెల దాటినప్పటికీ ఇప్పటివరకు కార్మికుల రావలసినటువంటి బెనిఫిట్స్ పై ఎలాంటి జీవని విడుదల చేయకపోవడం చూస్తుంటే కార్మికులను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని వారు తెలిపారు. కార్మికులకు హెల్త్ అలవెన్స్ తో పాటు జీతాన్ని కలిపి వేస్తామని, రిటైర్మెంట్ అయిన కార్మికులకు లక్ష రూపాయలతో పాటు నెల పెన్షన్, ఏవి వెహికల్ డ్రైవర్లకు 24 వేల రూపాయలు, కార్మికుడు మరణిస్తే 7 లక్షల రూపాయలు చెల్లిస్తామని, క్లాప్ ఆటో డ్రైవర్లకు 24000 రూపాయలు వేతనాన్ని ఇస్తామని చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగాలు కల్పి స్తామని హామీలు ఇవ్వడం జరిగిందని కానీ, అమలకు జీవోలు విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే అమలకు జీవన విడుదల చేయకపోతే ప్రభుత్వం గుణపాఠం తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

కార్యక్రమంలో ఉరుకుందు, గిడ్డయ్య, రామదాసు, యోహాన్, ఆనంద్,భీమన్న గౌడ్, రాజు, పల్లవ రాజు, మారేష్,చిన్న నరసింహులు, ఆదమ్, సుందరప్ప, దేవదాస్,నబి రసూల్‌లు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లాలో వైసీపీకి భారీషాక్

పార్టీకి రాజీనామ చేసిన సీనియర్ నేత చెరుకుచెర్ల రఘురామయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో వైసీపీకి బారీ షాక్ ఏర్పడింది వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ,సీనియర్ నాయకులు చెరుకుచెర్ల రఘురామయ్య వైసీపీకి రాజీనామ చేసినట్లు ప్రకటించారు. మంగళవారం హెూటల్‌లో ఏర్పాటు చేసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తన తనకు ఈ పరిస్థితి వస్తుందని ఎన్నడూ ఊహించుకోలేదన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఆప్తుడుగా ఉంటున్న వారిలో నేను ఒకడినని చాలా భాధతో బయటకు పోవలసి వస్తుందన్నారు. వైసీపీలో ఉంటూ అవమానాలకు , గురికావడమే కాకుండా గుర్తింపు కూడా లేకుండా పోయిందన్నారు. తన రాజీనామ లేఖను సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పంపిస్తున్నానని తెలిపారు. తన మిత్రులు, శ్రేయోభిలాషులతో చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి మాటతప్పడం, మడమతిప్పడం అలవాటైందన్నారు. నందికొట్కూరు రిజర్వుడు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న ఆర్థర్‌కు సీటు నిరాకరించినందుకు తనను చాలా బాధించిందన్నారు. ఆయన పార్టీకి ఎంతో విధేయుడగా ఉండటమే కాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నారన్నారు. అటువంటి వ్యక్తికి టిక్కెట్ ఇవ్వకుండా అవమానంకు గురిచేశారన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది దళితులు, బీసీలకు టిక్కెట్లు ఇవ్వకుండా వారి గొంతు కోశారన్నారు.5 సంవత్సరాలు పూర్తి అవుతున్న రాష్ట్రంలో 32 మంది ఎమ్మెల్యేలు, రాష్ట్రస్థాయిలో చైర్మెన్‌లుగా ఉంటున్న వారికి ఇంత వరకు సీఎం అపాయింట్ మెంట్ ఇంతవరకు దొరకలేదన్నారు. అమరావతిలో అంబేద్కర్ విగ్రహం పెట్టి నేను దళితులను ఉద్దరిస్తారని చెప్పి మరో వైపు దళితులకు సీట్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని, అప్పులపాలు చేశారన్నారు. ఏ కార్యాలయానికి పోయిన లంచం ఇవ్వనిదే పని జరగడం లేదన్నారు.రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్నారు. తాను వైసీపీ రాజీనామ చేస్తున్నానని, తాను ఏపార్టీలో చేరబోతున్నాననే విషయం త్వరలో తన నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని తన అనుచరులతో మాట్లాడి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామన్నారు. నియోజకవర్గంలో అనేక మంది అధికార వైసీపీపై అసంతృప్తితో ఉన్నారని తెలిపారు.ఈ సమావేశంలో కొత్తపల్లి వైసీపీ నేత సుబ్బరాయుడు యాదవ్, చెరుకుచెర్ల గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

అధినేత నందికొట్కూరు సైకిల్ ఎవరి చేతుల్లోకి

- నందికొట్కూరు నియోజకవర్గ అభ్యర్థి ఎంపికపై ఆ నేతల పంతం నెగ్గేనా..!
- మాండ్ర-మహేష్‌నాయుడులకు రాజుకుంటున్న టిక్కెట్ విభేదాలు..!!
- ఇప్పటికే రెండు సార్లు నందికొట్కూరు టిక్కెట్ జయసూర్యకే అంటూ ప్రకటించిన మాండ్ర !
- అధిష్టానానికి ఫిర్యాదు చేసిన మహేష్ నాయుడు, కాకరవాడలు
- అధినాయకత్వం చెప్పకుండానే ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించిన పార్టీపెద్దలు
- కె.చిన్న వెంకటస్వామికి టిక్కెట్ ఇవ్వాలని పట్టుబట్టిన రాష్ట్ర బీసీ నాయకుడు మహేష్ నాయుడు
- నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి లేదా బైరెడ్డి శబరి అంటూ జోరుగా ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నందికొట్కూరు నియోజకవర్గం ఈ పేరు వినగానే పేరుమోసిన రాజకీయ నాయకులు బైరెడ్డి శేషశయనారెడ్డి, మద్దూరు సుబ్బారెడ్డి, ఇప్పేల తిమ్మారెడ్డి, మాండ్ర గిడ్డారెడ్డి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గౌరు వెంకట రెడ్డి, మాండ్ర శివానందరెడ్డి, యువ నాయకుడు బైరెడ్డి సిద్దార్థ ల పేర్లు వినిపిస్తాయి. అయితే నందికొట్కూరు నియోజకవర్గం నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా 2009లో ఎస్సీ నియోజకవర్గంగా మారింది. అప్పటి నుండి రెడ్డి సామజిక వర్గం నేతలు అందరూ పాణ్యం నియోజకవర్గంకు మకాం మార్చారు. అయినప్పటికీ నందికొట్కూరు నియోజకవర్గంలో వారి ఆధిపత్యం కోసమే పాకులాడుతున్నారు. పేరుకు ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ ఇక్కడ ప్రధాన పార్టీలలో బైరెడ్డి కుటుంబం నుండి వచ్చిన సిద్దార్థ రెడ్డి, గౌరు వెంకట రెడ్డి, మాండ్ర శివానందరెడ్డి లు మద్దతు ఇచ్చిన నేతలకే టిక్కెట్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. 2009 లో లబ్బి వెంకటస్వామి ఎమ్మెల్యే గా పని చేశారు. ఆ తరువాత 2014 లో ఎక్కలదేవి ఐజయ్య, 2019లో తొగురు ఆర్థర్‌లు ఎమ్మెల్యేలు గా పని చేశారు. ఇక్కడ పని చేసిన ఎమ్మెల్యేలకు కేవలం ఒక్కసారి మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు ఈ స్థానిక నేతలు. ఎందుకంటే మరోసారి వారికి టిక్కెట్లు ఇప్పిస్తే ఇక్కడ నిలదొక్కుకుంటారని, తమ అధిపత్యానికి ఎక్కడ ఇబ్బంది వస్తుందో అని సార్వత్రిక ఎన్నికలు వచ్చిన ప్రతిసారి కూడా అభ్యర్థులను మారుస్తున్నారు. అయితే ప్రస్తుతం అధికార పార్టీలో కడప జిల్లాకు చెందిన డాక్టర్ సుధీర్ ధారా ను వైకాపా పార్టీ తరపున బైరెడ్డి సిద్దార్థ రెడ్డి మద్దతుతో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించారు. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న మాండ్ర శివానందరెడ్డి ఆయన ప్రధాన అనుచరుడు, వారి కుటుంబానికి సన్నిహితుడైన గిత్తా జయసూర్య ను అభ్యర్థిగా రెండు నెలల క్రితం ప్రకటించారు. అయితే అధిష్టానం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ అధిష్టానం చెప్పకుండా ప్రకటించడంతో అధినేత ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇప్పటికే నందికొట్కూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న కాకరవాడ చిన్న వెంకట స్వామి కి టిక్కెట్ ఇస్తారని గత కొంత కాలంగా నియో జక వర్గంలో ప్రచారం జో రుగా సాగుతోంది. అ యితే మాండ్ర శివా నం దరెడ్డి, గౌరు వెంకట రెడ్డిలు అతని అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీ టిక్కెట్ కోసం ఆశావహులు జయసూర్య, డాక్టర్ మనోరాజ్, బండి జయరాజు, కాటేపోగు మల్లికార్జున, గట్టు తిలక్, ముగ్గురు, నలుగురు ఉండటంతో ఎవరి ప్రయత్నాల్లో వారు వున్నారు.అయితే గత పది రోజుల క్రితం మిడుతూరు మండల కేంద్రంలో జరిగిన జయహెూ బీసీ సభలో మాండ్ర నందికొట్కూరు అభ్యర్థిగా స్థానికుడు గిత్తా జయసూర్య అని అధినేత తో మాట్లాడి ప్రకటిస్తామని తెలిపారు. అయితే అధిష్టానం చెప్పకుండా రెండు సార్లు అభ్యర్థిగా జయసూర్య ను ఎలా ప్రకటిస్తారని నియోజకవర్గంలోని కొందర నేతలు అధిష్టానానికి పిర్యాదు చేశారు. దీనివల్ల మాండ్ర కు అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. పత్తికొండ బహిరంగ సభకు వచ్చిన చంద్రబాబు మాండ్ర శివానందరెడ్డి కి కలిసేందుకు అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని ? నియోజకవర్గంలో జోరుగా ప్రచారం జరుగుతోంది.

నందికొట్కూరు టిక్కెట్ కేటాయింపులో ఎవరి పంతం నెగ్గుతుంది

నందికొట్కూరు టిక్కెట్ విషయంలో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి గిత్తా జయసూర్య, బండి జయరాజులకు ఇవ్వాలని అధినేత చంద్రబాబు వద్ద ఇప్పటికే పేరు ప్రతిపాదించారని, నందికొట్కూరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర బీసీసెల్ నాయకులు మహేష్ నాయుడు విద్యావంతుడు, విద్యార్థి ఉద్యమ నాయకుడు కాకరవాడ చిన్న వెంకటస్వామికి ఇవ్వాలని ప్రతిపాదన పెట్టి తప్పకుండా కాకరవాడకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది.ఈ టిక్కెట్ విషయంలోనే మహేష్ నాయుడు కు, మాండ్ర శివానందరెడ్డిలకు మధ్య విభేదాలు పొడచూపాయి. పాములపాడు లో జరిగిన జయహెూ బీసీ లో బీసీ సెల్ నాయకుడు అయిన మహేష్ నాయుడును స్టేజి పైకి పిలవలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారని బీసీ సెల్ నాయకులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో జయసూర్య పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. అంతే కాకుండా మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి వైకాపా నేతలు చేరికలు జరుగుతున్నాయి. మరి నందికొట్కూరు నియోజకవర్గ టిక్కెట్ విషయంపై ఎవరి పంతం నెగ్గుతుందో , తెలుగుదేశం పార్టీ అధినేత సైకిల్ కీ ఎవరికి కేటాయిస్తారో ! వేచి చూడాలి..

నంద్యాల పార్లమెంట్ బరిలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డినా..శబరికా..!

గత సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల పార్లమెంట్ బరిలో ఉన్న ప్రస్తుత ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి స్థానంలో నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిని దింపాలని లేదంటే అదే కుటుంబానికి చెందిన బైరెడ్డి శబరికి ఎవరో ఒకరు ఎంపీ గా అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పరిశీలిస్తున్నారని తెలిసింది. అదే జరిగితే ఉమ్మడి కర్నూలు జిల్లాలో రాజకీయ చదరంగం జరిగే అవకాశం ఉంది. నంద్యాల పార్లమెంట్ పరిధిలో పాణ్యం, నందికొట్కూరు, నంద్యాల, శ్రీశైలం నియోజకవర్గాల్లో ఉన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రధాన అను చరులు, అభిమానులు వైకాపా నుండి కూడా తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయని నంద్యాల పార్లమెంట్ రాజకీయం రసవత్తరంగా మరే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

జేఈఈ మెయిన్ సెషన్ 1 ఫలితాలలో నారాయణ ప్రభంజనం



విశాలాంధ్ర -కర్నూలు సిటీ : జేఈఈ మెయిన్ 2024 సెషన్ 1 ఫలితాలలో మరోసారి కర్నూలు నారాయణ విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం ప్రశంసించింది. మంగళవారం కర్నూలు నారాయణ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో నారాయణ కళాశాలల డి.జి.ఎమ్. టి.గోవర్ధన్ రెడ్డి, డీన్ లు ఆంజనేయ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నరసింహ రావులుఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నారాయణ కళాశాలలో షాహెద్ అలిఖాన్ 99.93, బి. వేదవ్యాస్ 99.92, పి.సాకేత్ సాయి మణికంఠ 99.71, ఎస్. సాకేత్ రామ్ 99.62, ఆర్.సాయి అభినయ్ 99.49, ఎమ్. ధనుజ్ సాయి 99.16, టి.సాయి నిఖిల్ రెడ్డి 98.88, ఎమ్. లాస్య 98.54, టి. ప్రణిత 98.35, టి.కె.సౌమ్య శ్రీ 98.30, ఎమ్.హరిక 98.23, జి. సర్వజిత్ 97.74, ఎ. జస్వంత్ 97.74, టి. సువార్త 97.72, బి.శ్రావ్య 97.40, ఎమ్. దినేశ్వర కుమార్ 97.39, బి. గౌతమ్ సాయి 97.24, ఎమ్. సోహిత్ రెడ్డి 97.21, యు. నవ్య శ్రీ 97.11 పర్సంటైల్ సాధించారని తెలిపారు. 99 పర్సంటైల్ పైన 6 గురు, 98 పర్సంటైల్ పైన 11 మంది, 97 పర్సంటైల్ పైన 19 మంది, 96 పర్సంటైల్ పైన 26 మంది, 95 పర్సంటైల్ పైన 37 మంది, 90 పర్సంటై ల్ పైన 83 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు వారు తెలిపారు. ఈ అద్భుతమైన ఫలితాలు విద్యార్థుల నిబద్ధత, తల్లిదండ్రులు అందించిన మద్దతు మరియు నారాయణ యొక్క అనుభవజ్ఞులైన అధ్యాపకుల విద్యాబోధన కారణంగా సాధ్యపడిం దని చెప్పారు. ప్రిన్సిపాల్స్ వేణు గోపాల్ రెడ్డి, జయరామి రెడ్డి, సుధాకర్ రెడ్డి, విజయ మోహన్, వి.సుజాత అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్ సెషన్1 పాలితాల్లో శ్రీ చైతన్య విజయభేరీ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: జె.యి.యి. మెయిన్స్ 2024 మొదటి సెషన్ ఫలితాలలో కర్నూలు శ్రీ చైతన్య కళాశాల విద్యార్థి ప్ర ప్రథమంగా 100 కి 100 పర్సెంటైల్స్ తో కొత్త ఒరవడిని సృష్టించారని శ్రీ చైతన్య కళాశాలల ఎ.జి.ఎమ్. మురళీకృష్ణ, డీన్ లు సరళ, బాలాజీలు తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎ.జి.ఎమ్. మురళీకృష్ణ మాట్లాడుతూ పి.ప్రణీత్ రెడ్డి ఫిజిక్స్ విభాగంలో 100 కి 100 పర్సెంటైల్ 86 అసాధారణ ప్రతిభ కనబరిచాడు మరియు 300 మార్కులకు 250 మార్కుల తో 99.77 పర్సెంటైల్, వి.ఉమా లికేశ్ 98.75 పర్సెంటైల్, 2.36 ౹65 98.65 235, 4.4 97.58 35 లాంటి అనేక ఉత్తమ పర్సెంటైల్స్ సాధించారని తెలిపారు.ఈ ఫలితాలు కేవలం కర్నూలు శ్రీ చైతన్య నుండి మాత్రమేనని వేరొక ప్రాంత ఫలితాలు కావని ఎ.జి.ఎమ్.మురళీకృష్ణ తెలిపారు. కళాశాలలో జరిగిన అభినందన సభలో ఈ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ రాబోయే జెయియి మెయిన్స్ ఫేజ్-2 లో మిక్కిలి మెరుగైన ప్రతిభను అనేక మంది విద్యార్థులు సాధించ గలరని, సాధించగలగటానికి కావలసిన తర్ఫీదును విద్యార్థులకు అందజేస్తున్నామని ఇదే విధమైన విజయపరంపరను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

15న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలుకు రాక

విశాలాంధ్ర -కర్నూలు జిల్లా పరిషత్తు : ఈనెల 15న (గురువారం) ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు రాక సందర్భంగా భద్రత పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కర్నూలు రేంజ్ డీఐజీ సిహెచ్. విజయరావు , జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌లు పర్యటన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచించారు.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి హాజరు కానున్న నేపథ్యంలో కర్నూలు బళ్ళారి రోడ్డులోని కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ పరిసరాలు , ఓర్వకల్లు ఏయిర్ పోర్టులో భద్రతా పరంగా పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. అడిషనల్ ఎస్పీ, నలుగుగురు డిఎస్పీలు, 16 మంది సీఐలు, 17 మంది ఎస్సైలు, 63 మంది ఎఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, 130 మంది కానిస్టేబుళ్ళతో పాటు 18 మంది మహిళా పోలీసులు, 70 మంది హెూంగార్డులతో పాటు, ఇతర జిల్లాల నుండి అడిషనల్ ఎస్పీ, ఐదుగురు డిఎస్పీలు, 9 మంది సీఐలు, 30 మంది ఎస్సైలు, 50 మంది ఎఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళ, 110 మంది కానిస్టేబుళ్ళు, 18 మంది మహిళా పోలీసులు, 50 మంది హెూంగారులు , 3 స్పెషల్ పార్టీలు, 97 మంది ఎఆర్ పోలీసులు బందోబస్తు విధులలో పాల్గొంటారు.హెలిప్యాడ్ , వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించి సమన్వయంతో పని చేయాలని , ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీఎం వచ్చే ముఖ్యమైన రహదారులను, రూట్ బందోబస్తులను పరిశీలించారు.పోలీసు అధికారులకు సిబ్బందికి తగిన సూచనలు, సలహాలను చేశారు.

బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర-హెూలగుంద : హెూలగుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరనికి కొండలో మంగళవారం ఎస్సై పెద్దయ్య నాయుడు ఆధ్వర్యంలో 600 లీ.బెల్లం ఊట ధ్వంసం చేశారు. ఎస్సై జి.పెద్దయ్య నాయుడు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల సందర్భంగా మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. నాటు సారా తయారీ అమ్మకాలు జరిగే వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కర్ణాటక మద్యం రవాణా కాకుండా అరికట్టడానికి గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విలన్ విక్రమ్ గౌడ్ సందడి

విశాలాంధ్ర-కోసిగి : స్థానిక రేణుక ఎల్లమాంబను మంగళవారం సినిమా విలన్ విక్రంమ్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమాల్లో ఇప్పటి వరకు ఫుల్ లెన్త్ రోల్ గద్దలకొండ గణేష్ సినిమాలో చేయడం జరి గిందని మిగతా సినిమాల్లో చిన్న చిన్న క్యారెక్టర్లు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం గోపీచంద్ , రవితేజ సినిమాల్లో నటిస్తున్నట్లు తెలిపారు.ఉరుకుంద ఈరన్న స్వామి, రేణుక ఎల్లమాంబ, మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నట్లు తెలిపారు. చూసిన ప్రతి ఒక్క ప్రేక్షకుడు గుండు విలన్‌గా గుర్తు పడతారన్నాడు. మంత్రాలయం వెళుతున్న సమయంలో కోసిగి మండల ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యులు హనుమేష్ , శ్రీరామ్ , షబ్బీర్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

ఎన్నికల సరళిపై అవగాహన

విశాలాంధ్ర - చిప్పగిరి: రాష్ట్రంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల సరళి పై తాసిల్దార్ పద్మజ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి తాసిల్దార్ కార్యాలయము నందు మండలంలోని ఆయా గ్రామాల బి ఎల్ ఓ లకు సార్వత్రిక ఎన్నికలపై సమావేశమును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిప్పగిరి మండల తాసిల్దార్ పద్మజ, చిప్పగిరి ఎస్సై మహమ్మద్ రిజ్వాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అలసత్వం వహించకుండా ఎన్నికల సరళి పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటర్ల జాబితా లో మార్పులు చేర్పులపై పకడ్బందీగా ఉండాలని ఏ చిన్న పొరపాటు జరిగిన సమస్యలు కోరితెచ్చుకున్న వారమవుతామన్నారు. ముఖ్యంగా ఫారం 6, 7, 8 పై ప్రజలకు గ్రామాలలో సంబంధిత బిఎల్వోలు అవగాహన కల్పించి మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు.18 సంవత్సరాలు పూర్తి అయిన యువత యువకులు అర్హులై ఉంటే ఈనెల 18 లోపు ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవచ్చన్నారు. అనంతరం అవగాహన సదస్సుకు హాజరైన బి ఎల్ ఓ లకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్ స్వామి, రెవెన్యూ కార్యదర్శిలు మల్లికార్జున , తిమ్మప్ప, ఈరన్న, పెద్దన్న , చందు నాయక్, హనుమాన్ నాయక్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల బి ఎల్ వో లు పాల్గొన్నారు.

రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీని మంజూరు చేయాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల: గతేడాది ఖరీఫ్ సీజన్లో కరువుతో పంటలు దెబ్బ తిన్న రైతంగానికి ప్రభుత్వం వెంటనే ఇన్పుట్ సబ్సిడీని మంజూరు చేయాలని ఏపీ రైతుసంఘం(ఏఐకెఎస్) మండల నాయకులు నరసింహులు, కె గోవిందులు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీ రాజాకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ రైతు సంఘం ఏఐకేఎస్ రాష్ట్ర కమిటీ మేరకు 2023 సంవత్సరం ఖరీఫ్ సీజన్లో కరువు పంటలు దెబ్బతిన్న రైతులందరికీ తక్షణమే ఇన్పుట్ సబ్సిడీని ఇవ్వాలని కోరుతూ గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించి తహసిల్దార్లకు వినతిపత్రం సమర్పిస్తున్నామని అన్నారు.అందులో భాగంగానే గోనెగండ్లలో కూడా కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు పదివేల ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి.పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటల బీమా పరిహారం ఎకరాకు 20వేల నుండి 50 వేలు ఇవ్వాలి. కార్యక్రమంలో పరమేష్ తిమ్మారెడ్డి లోకేష్ తిమ్మప్ప కైరవాడి శ్రీరాములు పిల్లిగుండ్ల నాగరాజు ఎంసి రంగస్వామి బొంబాయి రాముడు జనార్దన్ రెడ్డి హనుమంత రెడ్డి చిన్న సోమన్న రంగన్న పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 14, ఫిబ్రవరి 2024

పరిష్కారానికి నోచుకోని మండల సర్వసభ్య సమావేశాలు ఎందుకు

విశాలాంధ్ర-దేవనకొండ: మండలంలోని నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రభుత్వం విఫలమైందని సమస్యలుపరిష్కారానికి నోచుకోని మండల సర్వ సభ్య సమావేశాలు ఎందుకని ఎంపీటీసీ విజయ భాస్కర్ గౌడ్, సర్పంచులు వెలమకూరు భాస్కర్, బేతపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. స్థానిక ఎంపిటిసి తపాల శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ దేవనకొండ గ్రామపంచాయతీ పరిధిలో కూరగాయల మార్కెట్ వేలంపాటలు నిర్వహించకుండా అనధికారకంగా నిర్వహిస్తున్నారని దీంతో పంచాయతీకి రావలసిన ఆదాయానికి గండి పడిందని సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. దేవనకొండ క్రాస్ రోడ్డు కి వెళ్లే మార్గంలో అనధికారికంగా రహదారిని గుంతల మయం చేసి మంచినీటి కొళాయికి పైప్ లైన్ వేసుకుంటున్నారని వీటిని నియంత్రించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నేలతలమరి ఎంపిటిసి విజయ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లో వర్షాలు కురవకపోవడంతో రైతులకు తీవ్రంగా పంట నష్టం జరిగిందన్నారు. ఈ మేరకు కరువు పరిహారానికి నివేదికలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపమన్నారు. ఎంపీపీ లక్ష్మీదేవి మాట్లాడుతూ మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులు, సమస్యలపై తీర్మానాలు చేసి ప్రభుత్వము, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో ఈద్రూస్, ఈవోపీఆర్డి సూర్యనారాయణ, ఎంఈఓ తిమ్మారెడ్డి, రహదారుల, విద్యుత్ , ఆర్డబ్ల్యూఎస్, పి ఆర్ ఇంజనీర్లు లక్ష్మీ శ్వేత, రవీంద్ర, మురళి మోహన్, ఉదయ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ గారి ఛాంబర్ లో జర్నలిస్ట్ ల ఇంటి స్థలాల మంజూరు కు సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవో నెం.535 లో పొందుపరిచిన నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ళ స్థలాలు మంజూరు కు తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు..5 సంవత్సరాల అనుభవం కలిగిన 368 మంది అక్రిడిటేటెడ్ జర్నలిస్టుల జాబితా సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా వచ్చిందని, ఈ జాబితాను మండల వారీగా విభజించి తహసీల్దార్ లకు పంపించి వెరిఫికేషన్ చేయించడం జరిగిందన్నారు.. దరఖాస్తు చేసుకున్న విలేకరులు కోరుకున్న విధంగా ఆయా మండలాల్లో, డివిజన్ కేంద్రాల్లో, కర్నూలు నగరం లో ఇళ్ళ స్థలాల కోసం భూములను గుర్తించడం జరిగిందన్నారు. జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం కు సంబంధించిన కమిటీ సభ్యులు ఆ స్థలాలను పరిశీలించాలని కలెక్టర్ కమిటీ సభ్యులు నాగిరెడ్డి కి సూచించారు. కర్నూలు నగరానికి సంబంధించి రెండు చోట్ల భూమిని గుర్తించడం జరిగిందని, తహశీల్దార్ల తో కలిసి వెంటనే ఆ భూములను పరిశీలించి తమ అభిప్రాయం చెప్పాలని కలెక్టర్ తెలిపారు .. గురువారం సాయంత్రం పరిశీలిస్తామని కమిటీ సభ్యులు నాగిరెడ్డి తెలిపారు.. అనర్హులుగా గుర్తించిన జర్నలిస్టులు వెరిఫికేషన్ కు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే డి ఆర్ ఓ లేదా సంబంధిత తహసీల్దార్ కు తెలియచేయవచ్చని కలెక్టర్ సూచించారు... అదే విధంగా నంద్యాల జిల్లాకు సంబంధించిన 15 మంది విలేకరులు కర్నూలు జిల్లాలో పని చేస్తున్నామని, కర్నూలు నగరంలో స్థలం కావాలని కోరియున్నారని, ఆ జాబితాను నంద్యాల డిఆర్ఓ కి పంపించి వెరిఫై చేయించి, అర్హులైన వారికి ఇళ్ళ స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో డిఆర్ఓ మధుసూదనరావు, సమాచార శాఖ డిడి జయమ్మ, కమిటీ మెంబర్ నాగిరెడ్డి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, కల్లూరు,కర్నూలు రూరల్, కర్నూలు అర్బన్ తహసీల్దార్లు మునివేలు, రామాంజులు నాయక్, మోహన్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్సై జి.కృష్ణమూర్తికి ఆత్మీయ వీడుకోలు

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ గా జి.కృష్ణమూర్తి బాధ్యతలు నిర్వహించి నేడు ఆత్మకూరు నుండి మాధవరంకు బదిలీపై వెలుతున్న సందర్భంగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి శ్రీనివాసరావు, సీఐ ఎం నాగభూషణ్, టౌన్ సిఐ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీఎస్పీ మాట్లాడుతూ. ప్రభుత్వ శాఖలో పనిచేసే ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని అన్నారు. ఆత్మకూరు మండలంలో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ ఎస్సై నారాయణరెడ్డి, కొత్తపల్లి ఎస్సై హరిప్రసాద్, వెలుగోడు ఎస్సై భూపాలుడు, పాములపాడు ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్లలో మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య స్వాతంత్ర సమరయోధురాలు భారతదేశ మొట్టమొదటి మహిళా గవర్నర్ సరోజినీ దేవి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు సరోజినీనాయుడు లాంటి దేశభక్తులను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. స్వాతంత్రోద్యములో మహిళలను పాల్గొనేలా చేసి వారి యొక్క అక్షరాస్యతకు,లింగవివక్ష కు వ్యతిరేకంగా ఉద్యమించారు అని తెలిపారు. మూసి నదికి వరదలు వచ్చినపుడు అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ శ్రీపతి మాట్లాడుతూ సామాజిక ,ఆర్థిక ,రాజకీయ రంగాల్లో మహిళలు రాణించినట్లయితే అవినీతి రహిత సమాజాన్ని శాంతి భద్రతలు కలిగిన దేశాన్ని చూడగలమని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగేశుడు ,జహీరాభి, మల్లికార్జున, శివశంకర్ రెడ్డి తిరుపతి రెడ్డి ,సురేష్ రెడ్డి, వెంకటరమేష్ ,ఆడమ్ , వెంకటేశ్వర్లు, శైలజ మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమాన్ని చూసి ప్రజలు ఆదరిస్తారు - కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర- కోడుమూరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి,అర్హులైన పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమాన్ని చూసి ప్రజలు వైసీపీని ఆదరిస్తారని ఆ పార్టీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. ఎన్నికలవేళ టిడిపి వాళ్లు ఎన్నో కుయుక్తులతో ప్రజల్లోకి వస్తున్నారని వాళ్ళ కల్లబొల్లి మాటలు ప్రజలు ఏమాత్రం నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మంగళవారం కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ లు వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి కోడుమూరు మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పట్టణంలోని స్థానిక గూడూరు ఎంపీపీ సునీత, విజయప్రతాపరెడ్డి నివాసానికి చేరుకున్న వారికి స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.అక్కడినుంచి వారంతా ఊరేగింపుగా బయల్దేరి వెళ్లి గూడూరు

రహదారిలోని లక్ష్మమ్మ గుడి వద్ద కోడుమూరు నుండి చనుగుండ్ల వరకు సుమారు రూ.6కోట్ల 74లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరం మండల పరిధిలోని వర్కూరు గ్రామ రైతులకు ఎల్ఎల్సి కాలువ వద్ద ప్రత్యేక తూము ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. అలాగే వర్కూరు ఎస్సీకాలనీలో తాగునీటిని సమస్య పరిష్కారానికి పైప్ లైన్ ఏర్పాటు పనులకు వారు భూమి పూజలు చేశారు.ఈ సందర్భంగా కోట్ల హర్ష,సతీష్ లు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు.టీడిపి వాళ్ళు కొత్తకొత్త మొద్దు పోయిన ఆయుధాలతో ప్రజల్లోకి వస్తున్నారని,వారి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో గ్రామ,వార్డు సచివాలయాల్లో 2.5లక్షల శాశ్వత ఉద్యోగాలు కల్పించి,నిరుద్యోగులకు ఉపాధి కల్పించిందన్నారు.అలాగే 56వేల ఉద్యోగాలను వైద్య ఆరోగ్యశాఖలో భర్తీ చేశామన్నారు.సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈనెల 18న అనంతపురంలో నిర్వహించే సిద్ధం సభకు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మనక్‌కు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-చాగలమర్రి: జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనక్ విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర విద్యార్థి జీ గఫంబాబా రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో హెచ్‌ఎం కోటయ్య మాట్లాడుతూ ఈ నెల 11,12న నంద్యాలలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 173 సైన్స్ ప్రాజెక్టు పాల్గొనగా అందులో గఫార్‌బాబా తయారు చేసిన ప్రాజెక్టు యూజింగ్ స్మార్ట్ కార్డుకు రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. విద్యార్థికి గైడ్ టీచరుగా వ్యవహరించిన ఎర్రగుడి శ్రీనివాసులును,విద్యార్థి గఫార్‌లను హెచ్‌ఎం,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

76 శాతం రిజిస్ట్రేషన్లు పూర్తి

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండలంలో జగనన్న కాలనీలకు చెందిన ఇళ్ల ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ 76 శాతం పూర్తయినట్టు ఎంపీడీవో రఘురామ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 11 గ్రామ సచివాలయాల పరిధిలో 509 మంది లబ్ధిదారులకు చెందిన పట్టాల రిజిస్ట్రేషన్ చేయవలసి ఉందన్నారు. ఇప్పటివరకు 385 మందికి చెందిన పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన 124 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేయించేందుకు క్షేత్రస్థాయిలో కార్యదర్శులు వాలంటీర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చేశారు.

నూతన సుంకులమ్మ అవ్వ ఆలయం ప్రారంభం

విశాలాంధ్ర-హొళగుంద : మండలంలోని సమ్మత గేరిలో మంగళవారం నూతన సుంకలమ్మ అవ్వ మరియు నవగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని జంగమరహొసళ్ళి పీఠాధిపతి శంభు లింగస్వామి నిర్వహించారు. శంభు లింగ స్వామి మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక దైవచింతనతో మెలగాలని ఉపదేశించారు పల్లె ప్రాంతాలు ప్రశాంతతకు ప్రసిద్ధి అని ప్రజలందరూ కలిసిమెలిసి సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు కళకళలాడాలని కోరారు.నూతన ఆలయం నవగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి భజన కీర్తన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సర్పంచు శోభా, న్యాయవాది లక్ష్మీకాంత, గ్రామ పెద్దలు రాము,సీతయ్య, బెనకప్ప, వీరభద్రి, మౌలాలి, గాది లింగన్న గౌడ్, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కార్యకర్త మృతి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని గంగులపాడు గ్రామానికి చెందిన గాదిలింగప్ప (42)టిడిపి కార్యకర్త అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్‌రెడ్డి గాదిలింగప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. కుటుంబానికి తిక్కారెడ్డి అండగా ఉంటారని మట్టి ఖర్చులకు 5వేల రుపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు బాబురావు,యూనిట్‌ఇంచార్జీ రాఘవేంద్రస్వామి, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన సిద్దేశ్వర స్వామి కంకణా ధారణం

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుంద సిద్దేశ్వర స్వామి మహారథోత్సవం సందర్భంగా మంగళవారం స్వామివారికి వంశపారంపర్య ఆలయ ధర్మకర్త రాజా పంపను గౌడ్ ఆధ్వర్యంలో కంకణా ధారణ కార్యక్రమం ఘనంగా జరిగింది స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు మహారథోత్సవం సందర్భంగా స్వామివారి కంకణ దారుణంతో కార్యక్రమం ఆరు రోజులపాటు జరుగుతాయని ఆలయ ధర్మకర్త రాజా పంపను గౌడ్ తెలిపారు భక్తులతో ఆలయం కిటకిటలాడింది కార్యక్రమంలో శివన్న గౌడ, సిద్దార్థ గౌడ, అమ్రేష్ గౌడ, రేవన సిద్దన గౌడ, మల్లప్ప గౌడ భక్తులు పూజారులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీకి సర్వేలు కావాలా ... నాయకులు కార్యకర్తలు కావాలా.. ఎల్ఎల్ సి బోర్డ్ మాజీ డైరెక్టర్ గడ్డం నారాయణ

విశాలాంధ్ర - నందవరం : తెలుగుదేశం పార్టీకి సర్వేలు కావాలా... కార్యకర్తలు నాయకులు కావాలా ఆలోచించుకోవాలని, టీడీపి నాయకులు ఎల్ఎల్ సి బోర్డ్ మాజీ డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.టీడీపీ పార్టీ అధికారం కోల్పోయినప్పుడు పార్టీని నాయకులను కార్యకర్తలను రక్షిస్తూ పార్టీని ముందుకు నడిపిన వారిని , ఖర్చులు వ్యయప్రయాసలు ఓర్చుకున్న వారిని కాదని , సర్వే లు కులాలు పేరు చెప్పి డబ్బున్న వారికి సీట్లు కేటాయించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని కాంగ్రెస్‌లో ఉన్న వారిని టీడీపి లోకి ఆహ్వానించి మంచివారు నిజాయితీ పరుడు రైతు నాయకుడు అని గత ఎన్నికల్లో టీడీపీ ఎంపీ సీటు ఇవ్వడం జరిగిందని, జరగబోయే ఎన్నికల్లో ఎంపి సీటు లేదని వస్తున్న వార్తల నేపథ్యంలో కోట్ల నిజాయితీ , జిల్లాలోని ఆయన వర్గం మరియు ఆయన ఓటు బ్యాంక్ ఇప్పుడు టీడీపి అధిష్టానానికి కనపడటం లేదా...? తన అవేదన్ని వ్యక్తం చేశారు. కోట్ల ఎంపి గా పోటీ చేస్తే కర్నూల్ జిల్లా లో 7 నియోజకవర్గాలలో పోటీలో ఉన్న అభ్యర్థులకు కొండంత బలం 10 వెలా నుండి 20 వేల వరకు ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు బ్యాంక్ వస్తుంది అందరికీ తెలిసిన సత్యం. జిల్లాలో అంత వర్గం ఉన్న కోట్ల కుటుంబానికి సీటు కేటాయింపులు అధిష్టానం నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నా. అలాగే జిల్లాలోని ఎమ్మిగనూరు మంత్రాలయం

ఆదోని ఆలూరు పత్తికొండ నియోజకవర్గాలలో ఇన్చార్జిలకు కాకుండా సర్వే ల పేరుతో డబ్బున్న వారికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని వస్తున్న వార్తల నేపథ్యంలో.... ఇన్ని రోజులు పార్టీని నాయకులను కార్యకర్తలను బుజాన వేసుకున్న వారి పరిస్థితి ప్రశ్నార్థకం కాదా....టిడిపి నే నా కుటుంభం అనుకున్న మాజీ మంత్రి కీర్తిశేషులు బివి మోహన్ రెడ్డి కుమారుడు బివి జయనాగేశ్వర రెడ్డి కి కాకుండా డబ్బులున్న వారికి సీట్లు ఇస్తాం అని వార్తలు రావడం...అలాగే మంత్రాలయం నియోజకవర్గంలో బలమైన వర్గం కలిగిన నాయకులను ఎదుర్కొని రెండు సార్లు ఓటమిని పొంది ఆర్థికంగా నష్టపోయిన తిక్క రెడ్డి కి సీటు లేదని ప్రచారం జరగడం ఇది పార్టీకి మంచిదా... ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అతని జీవితమే తెలుగుదేశం అని పని చేసిన నాయకునికి , ఈరోజు జనసెన అంటే ఆయన పరిస్థితి ఏంటి... పత్తికొండ నియోజకవర్గంలో టీడీపి అంటే కేఈ , కేఈ అంటే టీడీపి అని పార్టీకి ఎంతో సేవ చేయిన మాజీ మంత్రి కృష్ణమూర్తి కుమారుడికి ఇంతవరకు సీటు ప్రకటించక పోవడం ఏంటని నారాయణరెడ్డి ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు యువనాయకులు నారా లోకేష్ ఆలోచించి కష్టకాలంలో పార్టీని బుజాన వేసుకొని పని చేసిన వారికే సీట్లు కేటాయించాలని కార్యకర్తలు నాయకులను గుర్తించాలని , పార్టీకి మోసం చేసి , ఈరోజు పార్టీ అధికారంలోకి వస్తుందని పార్టీలోకి వచ్చే వారిని గమనించాలని కోరుకుంటూ...సర్వే లు కూడా కచ్చితంగా వచ్చినవి కావని డబ్బులకు అమ్ముడుపోయాయి ఉండవచ్చని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సీట్ల వ్యవహారం ఇలాగే కొనసాగితే నాయకులు కార్యకర్తలు పార్టీని వదిలే పరిస్థితి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

వలరనబుల్ మ్యాపింగ్ రిపోర్ట్ లు ఇవ్వండి- జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు

విశాలాంధ్ర - నంద్యాల: రాబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు వలరనబుల్ మ్యాపింగ్ రిపోర్ట్ -2 ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వర్చువల్ వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా ఎన్నికల సమర్థవంత నిర్వహణపై నోడల్ అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారు లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల

(వలరనబుల్ మ్యాపింగ్) రిపోర్టులు సమర్పించాలని రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను పరిగణ లోకి తీసుకొని వలరనబుల్ మ్యాపింగ్ రిపోర్టులను సిద్ధం చేసి పంపాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల బృందాలకు ఈ నెలాఖరులోగా అన్ని శిక్షణలు పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఫారంలను వెంటనే పూర్తి చేసి అర్హులైన వారిని ఓటర్ల జాబితాలో నమోదు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే వీడియో వ్యూయింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ తదితర టీమ్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా బృందాలు నిర్వ హించాల్సిన విధులపై సమగ్ర అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

టీబి సర్వే వేగవంతం చేయండి

విశాలాంధ్ర- రుద్రవరం : మండలంలోని అన్ని గ్రామలలో టీవీ వ్యాధి గ్రస్తుల సర్వేలు వేగవంతంగా నిర్వహించాలని జిల్లా పారా మెడికల్ ప్రోగ్రాం అధికారి సునీత అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా టిబి రోగులకు సంబంధించిన రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ. మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి టిబి వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వెంటనే సంబంధిత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్షల్లో తేలిన వ్యాధిగ్రస్తులకు సంబంధిత మందులను పంపిణీ చేయాలన్నారు. ఈ సర్వేను వేగవంతంగా నిర్వహించాలని ఆమె అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు శివ మోహన్, నవీన్ లతోపాటు పలువురు ఆశాలు సిబ్బంది ఉన్నారు.

ఫౌండేషన్‌కు ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర -బనగానపల్లె : సమరసత సేవ ఫౌండేషన్ ధర్మనిధి కీ బనగానపల్లె భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి రూ. 10 వేలు సమరసతాసేవ ఫౌండేషన్ సభ్యులు లాయర్ మాధవ రెడ్డికి అందజేయడం జరిగింది.

నిత్యవసర సరుకులు పంపిణీ పై అలసత్వం వద్దు..!

విశాలాంధ్ర - చిప్పగిరి: గ్రామీణ ప్రాంతాలలో చౌక దుకాణములు ద్వారా ప్రజలకు అందించే నిత్యవసర సరుకుల పై ఎలాంటి అలసత్వం వహించకుండా సరుకులు పంపిణీ చేయాలని మండల తాసిల్దార్ పద్మజ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి తహసీల్దార్ కార్యాలయం నందు డీలర్ల సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పద్మజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు రేషన్ కార్డుల ద్వారా అందించే నిత్యవసర సరుకులలో ఎలాంటి అవకతవకలు జరిగిన అట్టి డీలర్ల పై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే నిత్యవసర సరుకులను ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు అందించాల్సిన బాధ్యత డీలర్లపై ఉందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులతో డీలర్లు

పరుసుగా ప్రవర్తించకుండా స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. నిత్యవసర సరుకులు పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఏ ఒక్క రేషన్ కార్డు లబ్ధిదారులు సరుకులు అందలేదని మాట రాకూడదని డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్ స్వామి, మండలంలోని ఆయా గ్రామాల చౌక దుకాణం డీలర్లు పాల్గొన్నారు.

దేశవ్యాప్త బంద్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వెలుగోడు : ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం అన్నారు. మండల సమావేశం స్థానిక సీఐటీయు కార్యదర్శి నాగమోహన్ అధ్యతన జరిగింది. ఈ సమావేశంలో ఏసురత్నం మండలం నాయకులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం 26,000 చెల్లించాలని, కౌలు రైతులకు పంట రుణాలు, పంట నష్టం, ఇన్సూరెన్స్ సౌకర్యం భూ యజమానితో సంబంధం లేకుండా కల్పించాలని, ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు వేతనం 600 చెల్లించాలని, ట్రాన్స్ పోర్ట్ కార్మికుల మెడపై పెట్టిన కత్తి హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను కొనసాగించాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం 44కార్మిక చట్టాలను 4సివిల్ కోడ్స్ మార్చి కార్మికుల కు ద్రోహం చేసి పెట్టుబడి దారులకు అనుకూలంగా మార్పు చేసింది. ఈవిధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న గ్రామీణ బంద్, ట్రాన్స్ పోర్ట్ సమ్మె, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు వెంకటయ్య, భాష, రహంత కిషోర్ ఎర్రబాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు త్రాగునీరు అందించడమే లక్ష్యం- ట్యాంకర్ల ద్వారా ఉచిత తాగునీరు సరఫరా

విశాలాంధ్ర -ఆస్పరి : ప్రజలకు త్రాగునీరు అందించడమే బండమీద వెంకటేశ్వర్ల సేవా సమితి లక్ష్యమని స్వర్గీయ కామ్రేడ్ పుప్పాల దొడ్డి బండమీద వెంకటేశ్వర్లు సేవాసమితి మండల నాయకులు న్యాయవాది సురేంద్ర, విరుపాక్షి, నాగేంద్రయ్యలు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోనే పుప్పాలదొడ్డి గ్రామంలో స్వర్గీయ కామ్రేడ్ పుప్పాలదొడ్డి బండ మీద వెంకటేశ్వర్ల సేవాసమితి ఆధ్వర్యంలో ప్రజ లకు ట్యాంకర్ల ద్వారా ఉచితంగా తాగునీరు సరఫరా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుప్పాలదొడ్డి గ్రామంలో దస్తగిరి తాత, యంకప్ప తాత స్వాముల వారి ఉరుసు మహోత్సవాల సందర్భంగా ప్రజలు ఎదుర్కొం

టున్న తీవ్ర తాగునీటిని దృష్టిలో ఉంచుకొని ట్యాంకర్ల ద్వారా ఉచితంగా ఇంటింటికి తిరుగుతూమంచి నీరు సరఫరా చేయడం జరిగిందన్నారు. పుప్పాలదొడ్డి గ్రామస్తులు గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల ప్రజా ప్రతినిధులు, మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదని ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా వెంకటేశ్వర్లు సేవా సమితి ఆధ్వర్యంలో చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, వేసేవి కాలంలో చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా నీటి సమస్య పరిష్కారం కోసం అధికారులు యుద్ధ ప్రాతపాదికన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి నాయకులు రంగన్న, రమేష్, రంగప్ప, బాలు, ఎర్రి స్వామి, భోజరాజు, వన్నప్ప, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.